క్లుప్తంగా

30న సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు రైతు సేవా సహకార సంఘం 56వ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంఘం సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న దాసరి తిరుమలేష్

మోత్కూరు : ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్య తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించకుండా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను అధికారులు అవమానించారన్నారు. ప్రొటోకాల్ పాటించని అధికా రులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆయన వెంట కూరెళ్ల వీరపెద్దులు, జిట్ట సోమయ్య, గద్దం నర్సయ్య, కూరెళ్ల రమేష్, కూరెళ్ల నర్సింహ్మ, పల్లె నవీన్, కూరెళ్ల చంద్రశేఖర్, గుగ్గిళ్ల కృష్ణ, చెడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 29వ వార్డులో ఆదివారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, గ్యాస్ చిన్న, కంసాని వెంకటేష్, డాక్టర్ కిరణ్, సామల భాస్కర్, బాలకృష్ణ, బట్టు మహేందర్, పోతంశెట్టి మంజుల పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

ఆత్మకూరు(ఎం): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని మోదీ దేశంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకుడు తుమ్మల మురళీధర్‌రెడ్డి నివాసంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యురాలు రూపారెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు జి. సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బొట్టు కృష్ణయ్య, పసల చంద్రశేఖరెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలి

మర్రిగూడ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని ఇందుర్తి గ్రామంలో సీపీఎం గ్రామశాఖ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మర్రిగూడ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, నీలకంఠం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, ఏర్పుల దుర్గమ్మ, గిరి వెంకటయ్య, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లాడ్జీలలో పోలీసుల తనిఖీలు



వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీఐ రమేష్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలోని పలు ప్రైవేటు లాడ్జీల్లో సీఐ రమేశ్ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. లాడ్జీల్లో రిజిస్టర్లను , సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. బస చేసే యాత్రికుల వివరాలు నమోదు చేయకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బస్సు ఎక్కాలంటే.. పరుగు పెట్టాల్సిందే

- గ్రామ స్టేజీలకు దూరంగా ఆపుతున్న ఆర్టీసీ బస్సులు
- పరుగులు పెట్టి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



బస్సు కోసం పరుగుపెడుతున్న ప్రయాణికులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల స్టేజీల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు ఆపిన స్టేజీకి దగ్గరగా కాకుండా దూరంగా ఆపుతుండడంతో బస్సు కోసం ప్రయాణికులు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మహిళలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం మీదుగా వివిధ డిపోలకు చెందిన సుమారు 90 ఆర్టీసీ బస్సులు నిత్యం హైదరాబాద్, భువనగిరికి రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ బస్సుల్లో అధికంగా ఎక్స్‌ప్రెస్ బస్సులే ఉన్నాయి. అయితే మండల కేంద్రంలోని బస్టాప్ వద్ద ఈ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూసిన బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. బస్సుల రాక గంటల తరబడి రోడ్డుపై నిలబడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

ఆర్డినరీ బస్సులు లేక అవస్థలు

మోత్కూరు నుంచి హైదరాబాద్ వైపు ఉదయం 6గంటలకు ఒకటి, మధ్యాహ్నం 12గంటలకు ఒక ఆర్డినరీ బస్సు మాత్రమే ఉన్నాయి. 6గంటల నుంచి 12గంటల మధ్య సమయంలో ఆర్డినరీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల మధ్యలో మరికొన్ని ఆర్డినరీ సర్వీస్‌లను నడిపించాలని పలువురు కోరుతున్నారు.

బస్సులు ఆపడం లేదు



"రెండు గంటల పాటు స్టేజీ వద్ద బస్సుల కోసం నిరీక్షించాల్సి వచ్చింది. బస్సులు సమయానికి రాకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డాం. బస్సులు స్టేజీ వద్ద ఆపడం లేదు. అధికారులు స్పందించి స్టేజీ వద్ద అన్ని బస్సులు ఆపాలని కోరుతున్నాం

– మొగిలిపాక బుచ్చమ్మ, ఆత్మకూరు(ఎం)

ఇబ్బందులు పడుతున్నాం



"మండల కేంద్రంలోని స్టేజీ వద్ద బస్సులు ఆపడం లేదు. రెండు బస్సులు ఆపకుండా పోయాయి. రెండు గంటల పాటు స్టేజీ వద్ద నిలబడాల్సి వచ్చింది. ఈ బస్సు కూడా దూరంగా ఆపడంతో పరుగెత్తి ఎక్కాను. బస్సుల కోసం నిత్యం ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

– లక్ష్మమ్మ, లింగరాజుపల్లి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని డాక్టర్ పొండాల మహేశ్వర్, పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ పుండరీక భక్త సమాజం ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి మేలుకొలుపు, ప్రత్యేక పూజల అనంతరం మహిళల కోలాటాలు, భక్తుల భజనల మధ్య స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పుండరీక భక్త సమాజం అధ్యక్షుడు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, కో ఆర్డినేటర్ మి ర్యాల లక్ష్మి, ఉపాధ్యక్షుడు బిట్ల చంద్రశేఖర్, సహాయకార్యదర్శి గుండు బాలకృష్ణ, ఎల్లమ్మ, జ్యోతి, బొమ్మ కుసుమ, చిక్క మహేశ్, ఉపేందర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండాల : మండల కేంద్రంలోని భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దేవరబోయిన మల్లేష్, ప్రశాంత్, మల్లేష్, శేఖర్, శోభన్‌బాబు, నర్సింహ, లింగయ్య, మధు, బాలకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని లప్పానాయక్ తండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధీరావత్ మంగ్యానాయక్ తో పాటు పలువురు కార్యకర్తలు ఆదివారం బీజేపీ లో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, ఎస్టీ మో ర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, శ్రీను నాయక్, ధీరావత్ మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జయమోహన్ చార్యులు, ఉపాధ్యాయులు వెంకటచారి, ప్రభాకర్, నరేందర్, కృష్ణవేణి, పాషా, విద్యావతి, ఆరె వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, బాలరాజు, బోదాసు ప్రకాష్, సార మల్లేష్, శ్యామ్, జానకిరామ్, శ్రీకాంతాచార్యులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులను ఆదుకోవాలని వినతి



ఎమ్మెల్యేను కలిసిన ఏఐటీయూసీ, హమాలీ కార్మికులు

భువనగిరిటౌన్ : కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు బియ్యం దిగుమతి అయ్యేలా చూడాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు కు సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్యూర్మెంట్ బియ్యాన్ని పురుగుల సాకుతో మార్కెట్ యార్డుకు బియ్యం రాకుండా చేసి హమాలీ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. కరోనా నుంచి మార్కెట్ యార్డ్‌లో వడ్ల కొనుగోలు నిలిపివేశారన్నారు. ఇప్పుడు బియ్యం కూడా రాకుండా చేస్తున్నారన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ గోడౌన్లకు లబ్ధి చేకూరే విధంగా భువనగిరి మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే భువనగిరి కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో బియ్యం దిగుమతి చేసేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, హమాలీ కార్మికులు వల్దాస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహ, కష్ణ, జగన్, మల్లేష్, లింగస్వామి, ధర్మయ్య పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



భూదాన్‌పోచంపల్లి : సభ్యత్వం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పార్టీ సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్‌అధ్యక్షుడు గంగదేవి జంగయ్య, లంబోధర్, రాజు పాల్గొన్నారు.

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ నాయకులు రాచకొండ కృష్ణ అన్నారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు, టేకులసోమారంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, లింగ స్వామి, దంతూరి సత్తయ్య, శ్రీరాములు, శ్రీనివాస్, దయాకర్, వెంకటేశ్, రంజిత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

• నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్లు



జిల్లా కేంద్రం ఆస్పత్రి ఎదుట నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయి. పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బహిరంగ ప్రదేశాల్లోనే మూత్ర విసర్జన చేస్తుడడంతో వీధులు కంపుకొడుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వీటిని పట్టించుకోకపోవడంతో పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించే పరిస్థితి లేదని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని టాయిలెట్లను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.



యాదాద్రికి వెళ్లే మార్గంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్డి



భువనగిరి బస్టాండ్ ఆవరణలో..

బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్ర



రామన్నపేట : పార్టీ జెండా ఎగురవేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



భువనగిరిటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

రామన్నపేట : గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని వెల్లంకి, కొమ్మాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ఆ పార్టీ మహాసభల్లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందన్నారు. మహాసభల్లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహచారి, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, ఎర్ర సుమలత, ఆవనగంటి నాగేష్, శానగొండ వెంకటేశ్వర్లు, బర్ల బాబురావు, స్వామి, ఎర్ర రవిందర్. కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, ఎర్రోళ్ల నర్సింహ, పున్న దత్తాద్రి, బానాల రాంరెడ్డి, గుణగంటి మల్లేశం, జెల్లెల లక్ష్మమ్మ, రాధ, కన్నెబోయిన రాజలింగం, ఆవనగంటి మల్లేశం, అంకం మురళీ, కర్రె సంతోష్, పాలెం అంజయ్య, బండ్ల పాండు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలులో విఫలం

అడ్డగూడూరు : రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో ఆదివారం సీపీఎం మహాసభ నిర్వహించారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా శీలం శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్ర అనిల్ , వల్లంభట్ల శ్రీనివాస్‌రావు, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మయిపల్లి గ్రామంలోని 700 సర్వే నంబర్‌లో పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం తారకరామ నగర్ 12వ శాఖ మహాసభను కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరామ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. శాఖ మహాసభలో వార్డు శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య బందెల ఎల్లయ్య, సభ్యులు మామిడి భారతమ్మ ,వల్దాస్ జంగమ్మ, మద్దెబోయిన సుందరయ్య, తూర్పుంటి నరసమ్మ, బండారి నవనీత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

రామన్నపేట : మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కొమ్మాయిగూడెంలో జరిగిన పార్టీ మహా సభలో ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు పోరాడి సాధించుకున్న ధర్మారెడ్డిపల్లి కాలువ ఆయకట్టు బీడుగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, ఎర్ర సుమలత, శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవిందర్. కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, బాణాల రాంరెడ్డి, గుణగంటి మల్లేశం, లక్ష్మమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి

మోటకొండూర్: అన్నిరకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బోలగాని జయరాములు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం పట్టణ శాఖ నూతన ప్రధాన కార్యదర్శిగా చెరుకు అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బందెల పోషయ్య, కొల్లూరు ఆంజనేయులు, బోగ రమేష్, చిన్న బత్తిని రోమన్, యాదగిరి, సాయిలు, ఉపేందర్, యాదయ్య, శ్రీనివాస్, నరసింహాచారి, లక్ష్మి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



భూదాన్‌పోచంపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన జర్నలిస్టులు దండు క్రిష్ణ, సురుపంగ కుమార్‌లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వారిని ఆదివారం ప్రెస్‌క్లబ్ సభ్యులు పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు,కోశాధికారి కుమార్, కార్యవర్గ సభ్యులు కూరెళ్ల మల్లేశం చారి, లక్ష్మీనారాయణ చారి, భువనగిరి కిషన్, షానూర్ బాబా, నిమ్మల సురేష్ గౌడ్, గోపి మహేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు మారేపల్లి శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ వీవర్స్ మార్కెట్ మార్చంట్ కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గుండు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సంగెం నవీన్, ప్రధానకార్యదర్శి నామాల శ్రీనివాస్, సహాయకార్యదర్శి కస్తూరి భాస్కర్, కోశాధికారి సూరెపల్లి జగదీశ్, భోగ నటరాజు, రుద్ర క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన ఎలగందుల లక్ష్మి ఇటీవల మృతి చెందింది. నాగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన రాయల సామేల్ ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూపు సభ్యులు సమకూర్చిన రూ.22 వేలను ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు సభ్యులు రాయల భాస్కర్, తలపాక మహేష్, మల్లేష్,మందుల మల్లేష్ , మల్లేష్, తోట కిష్టయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన గంధమల్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పీఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ నాయకుడు పనుమటి మమత నరేందర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగూరి గోపాల్, చేగూరి జంగయ్య , భాస్కర్, రాజమల్లు, అశోక్, కలుకూరి బాలనర్సింహ, పరమేష్, కలుకూరి వెంకటేష్, నర్సింహ, పెంటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సీహెచ్‌సీ సెంటర్‌ను వంద పడకల ఆస్పత్రిగా మార్చాలి

ఆలేరురూరల్ : ఆలేరు సీహెచ్‌సీ సెంటర్‌ను వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎం.ఇక్బాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసీయూ సెంటర్ వెంటనే తిరిగి ప్రారంభించాలన్నారు. సీహెచ్‌సీలో సరిపడా వైద్యులు లేక పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదన్నారు. సరైనా వైద్యం అందక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి నష్టపోతున్నారన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, మహేష్, అశోక్, అంజయ్య, భిక్షపతి, కిష్టయ్య, స్వరూప, మంజుల, భాగ్యమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు పెద్దచెరువు కట్ట బీటీ రోడ్డు మరమ్మతుల పనులకు మోక్షం కలిగింది. ఇటీవల రోడ్డు పనులకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆదివారం చెరువు కట్ట బీటీ రోడ్డు మరమ్మతుల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ 25 మీటర్ల పొడవు కుంగిన చెరువు కట్ట బీటీ రోడ్డుపై కంకర, వెట్ మిక్స్ వేసి తారు రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.

నూతన కమిటీల ఎన్నిక



అల్లి ఉదయ్‌కిశోర్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం మహామ్మాయి యూత్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లి ఉదయ్‌కిశోర్, గౌరవ అధ్యక్షుడిగా భోగ భానుప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా బాలిని ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపోలు మహేశ్, సహాయకార్యదర్శిగా అందె సాయి, కోశాధికారిగా శివకుమార్, డైరెక్టర్లుగా బడుగు శ్రీకాంత్, కడవేరు వినయ్, సందీప్, సాయిరాం, వ ల్లాల శివకుమార్, సాయి, రాజు, బాలరాజు, చరణ్‌సాయి, భరత్ ఎన్నికయ్యారు.

సీపీఎం గ్రామ కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో సీపీఎం గ్రామ శాఖ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఎండీ ముజ్జాక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు పానగాని భిక్షపతి, దేవరపల్లి చంద్రారెడ్డి, పంజాల వీరమ్మ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటు కమిటీ..

గుండాల : మండల కేంద్రంలో ఆదివారం సావిత్రీబాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటు మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా నల్ల సోమమల్లన్న, వైస్ చైర్మన్‌గా చిందం ప్రకాష్, కన్వీనర్‌గా ఈరసరపు యాదగిరి గౌడ్, కోశాధికారిగా దేవనబోయిన లింగయ్య, గౌరవ సలహాదారుడిగా గడ్డమీది పాండరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మహ్మద్ షర్ఫోద్దిన్, ఎస్.రామచంద్రయ్య, మద్దెపురం రాజు, ఎం.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, ప్రకాష్, అయిలయ్య, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.